సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యలపై చర్చిస్తున్న వార్డు ప్రజలు

సీసీసీ నస్పూర్, మార్చి 16: వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చింతకింది యాదగిరి, ఉపాధ్యక్షుడు బిజిగిరి బాలయ్య పేర్కొన్నారు. ఆదివారం సీసీసీలో నస్పూర్ 14వ వార్డు పెద్ద మనుషుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా ఉంటూ పరిష్కరించుకోవాలని తీర్మానం చేశారు. ఈ సమావేశం అనంతరం నూతన వార్డు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షుడిగా బాలయ్యలతో పాటు కోశాధికారిగా గడ్డం నర్సయ్య, శ్రీకాంత్, బండి వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా కదిరి రాజు, తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో వార్డు పెద్ద మనుషులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్య, యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 16: రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, యువజన రంగాలకు అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ నాయకులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ప్రకటిస్తామని, యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమయిందన్నారు. జిల్లాలో పాలిటెక్నిక్, ఐటీఐ, ఐఐటీ, ట్రిపుల్ ఐటీ కాలేజీలు మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రజాసంఘాల నాయకులు సాయికుమార్,కార్తిక్, దుర్గం దినకర్, రాజేందర్ టికానంద్, కోట శ్రీనివాస్, గిరికుమార్, నిఖిల్,మంజుల తదితరులున్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నుంచి అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

జైపూర్, మార్చి 16: మండలంలోని రామారావుపేట శివారు గోదావరి నుంచి శనివారం రాత్రి అనుమతులు లేకుండా అక్రమంగా నాలుగు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుకను రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పటుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను తదుపరి చర్యల నిమిత్తం జైపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ట్రాక్టర్లను పట్టుకున్న వారిలో రామగుండం టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఉపేందర్, జైపూర్ ఎస్ఐ నాగరాజు, ఏఎస్ఐ బాలయ్య, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ముత్యాల పోచమ్మ కొలుపు

అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

సీసీసీ నస్పూర్, మార్చి 16: నస్పూర్‌లోని ప్లడ్‌కాలనీలో ముత్యాల పోచమ్మ తల్లి కొలుపును ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా కొలుపు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఇక్కడ నాయకులు వంగ తిరుపతి, పవన్, కాటం రాజు, తిరుమల్‌రావు, రామస్వామి, దగ్గుల మధు, జాడి భానుచందర్, కాలనీవాసులున్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బహుమతులు సాధించిన సృష్టి పాఠశాల విద్యార్థులు

సీసీసీ నస్పూర్, మార్చి 16: కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ పోటీల్లో సీసీసీ నస్పూర్‌కు చెందిన సృష్టి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారు. ఇటీవల కాగజ్‌నగర్‌లో 5వ జాతీయస్థాయి ఓ పెన్ టూ ఆల్ స్టైల్ కరాటే, కుంగ్‌ఫూ పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన సాయినిషిత్ (ప్రథమ), సాయిరిత్విక్, సహస్రశ్ర (ద్వితీయ), ధావన్, ఆశిత్‌కుమార్ (తృతీయ) స్థానాల్లో విజయం సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అంబాల రాజ్‌కుమార్, కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. బ్లాక్‌బెల్ట్, బ్రౌన్‌బెల్ట్ బాలికల విభాగంలో సీసీసీ నస్పూర్‌కు చెందిన సిమ్రిత గ్రాండ్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నదని కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేశ్ తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య



తాండూర్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తాండూర్, మార్చి 16 : మండల కేంద్రంలోని కొత్తగుడిసెలు వద్ద పురాతన భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పూజల్లో బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. ఇక్కడ అర్చకులు, నిర్వాహకులు, తదితరులున్నారు.

అ'పూర్వ' సమ్మేళనాలు

మందమర్రి రూరల్ : పొన్నారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థులు

మందమర్రి రూరల్, మార్చి 16: మందమర్రి మండలంలోని పొన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1992-93వ సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 1991లో ఉపాధ్యాయులుగా పనిచేసిన ముద్దం పద్మారావు, చంద్రయ్య ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాదె రాంచందర్, వేల్పుల రమేశ్, పగిడి రాయలింగు, ఎనగందుల రమేశ్, సోదరి పున్నం, మల్లేశ్, జనార్దన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మందమర్రి, మార్చి 16: మందమర్రి పట్టణంలోని ఆదర్శ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మురిసి పోయారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు భీమ్‌రెడ్డి సమ్మిరెడ్డి, ఎడ్ల శంకర్, జంగిలి సాంబమూర్తి, హైదర్, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు తోకల నరేశ్, వెంకటేశ్, రాకం సంతోశ్, మంద సురేశ్, రవీందర్, రమేశ్, సంపత్, విజయ్, సునీత, కవిత, లత, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 16: పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు చౌక్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పాత శ్రీనివాస్, క్లబ్ అంతర్జాతీయ సంఘం సభ్యులు గంధం శ్రీనివాస్ గుండా ప్రమోద్ చిలువేరి వెంకటేశ్వర్లు, కోడిపాక వేణుగోపాల్, రావుల శంకర్, కాచం మధుకర్, అరవింద అమూల్ గోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, మార్చి16 : మేదరిపేటలో పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణు, వెంకటేశం, యూత్ అధ్యక్షుడు శివకుమార్, రవీందర్, మధు, కిషన్, రాయలింగం, శ్రీనివాస్, కొమురయ్య, శరత్, కాంతయ్య, గందె శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులున్నారు.

లక్షెట్టిపేట, మార్చి 16 : పట్టణంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య మహాసభ, మహిళా సంఘం, జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ చౌక్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాస్ కాంతయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, వైశ్య సంఘం నాయకులు చెట్ల రమేశ్, రాజమౌళి, కట్కం రమేశ్, తాటికొండ శ్రీనివాస్, కృష్ణ మోహన్, మహేందర్, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి నరెందుల సాహితి, రాధిక, లావణ్య, సంధ్య, అనూష, లత శ్రీ, సరిత, దివ్య, రమాదేవి, ఆర్ పద్మ, వీ పద్మ, దీపిక, టీ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

దండేపల్లి : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సభ్యులు

లక్షెట్టిపేట : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ..

రేపు ఆయుర్వేద వైద్య శిబిరం

సీసీసీ నస్పూర్, మార్చి 16: ఈనెల 18న మంగళవారం నస్పూర్‌కాలనీ మనోరంజన్ సముదాయ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం పర్సనల్ అరవిందరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక రోగాలకు వైద్య పరీక్షలు చేసి ఆయుర్వేద మందులు ఇస్తారని తెలిపారు. ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కుక్కల కాటుతో పలువురికి గాయాలు

బెల్లంపల్లి, మార్చి 16 : పట్టణంలో రోజురోజుకూ కుక్కల బెడద తీవ్రమవుతోంది. బస్తీలోని ఏదో ఒకచోట ప్రతిరోజూ ప్రజలు కుక్కల కాటు బారిన పడుతున్నారు. బజార్ ఏరియా, కాంటా చౌరస్తాలో కుక్కలు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న స్టేషన్ రోడ్ కాలనీలో తాజాగా ఆదివారం పలువురిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి చెందిన ఉదయ్‌శంకర్ మార్నింగ్ వాకింగ్‌కు వెళ్తుండగా కుక్క కరవడంతో కాలికి గాయమైంది. కరీంనగర్‌లో ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వర్తించే చందన డ్యూటీకి వెళ్తుండగా ఆమె కూడా కుక్కకాటు బారిన పడింది. మరో వ్యక్తిని కూడా కుక్క కరవడంతో గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి మరో ఇద్దరు మహిళలను కూడా కుక్కలు కరిచి గాయపరచడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలో కుక్కల బెడద తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పుస్తెలతాడు దొంగతనం

లక్షెట్టిపేట, మార్చి 16: పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన మహిళ కొత్త శ్యామల ఇంట్లో ఆదివారం ఒంటరిగా ఉండడాన్ని గమనించిన ఒక మహిళ ఆమె ఇంట్లోకి చొరబడి మెడలోని సుమారు 3తులాల బంగారు పుస్తెలుతాడు లాక్కొని పరార్ అయ్యిందని ఎస్ఐ సతీశ్ తెలిపారు. బాధితురాలు కొత్త శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మంచిర్యాల అర్బన్, మార్చి 16: పెద్దపెల్లి జిల్లా అంతర్గాం గోదావరి నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిందని అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి సమాచారం అందించినట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆదివారం తెలిపారు. మృతి చెందిన వ్యక్తి దాదాపు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మంచిర్యాల లేదా నస్పూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు అంతర్గాం ఎస్ఐ 8712656527 నంబర్‌లో సంప్రదించాలన్నారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 16: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం బిల్డింగ్ పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న బీజేపీ నాయకులు గమనించి విద్యుత్ శాఖ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. కాగా ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.

కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఎన్నిక

రెబ్బెన, మార్చి 16: రెబ్బెన మండల కేంద్రంలో రెబ్బెన కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆత్మకూరి నరేశ్, ఉపాధ్యక్షుడిగా అనిల్‌యాదవ్, గౌరవాధ్యక్షుడిగా కిషన్‌చంద్ అగర్వాల్, సలహాదారులుగా నటరాజ్ నారాయణస్వామి, సిద్దంశెట్టి సంతోశ్, కోశాధికారిగా బబ్బుబాయ్‌ను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఫణీంద్ర వర్మ (ఫైల్)

బస్సుకింద మంటల్లో బైక్

హాజీపూర్, మార్చి 16 : మండలంలోని గుడిపేట, ముల్కల్ల మధ్యలోని జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే, దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన జింజిరాల ఫణీంద్ర వర్మ (26) తన మోటర్ సైకిల్‌పై మంచిర్యాల నుంచి లక్షెట్టిపేటకు వస్తుండగా లక్షెట్టిపేట నుంచి మంచిర్యాల వైపునకు వెళ్తున్న నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మోటర్ సైకిల్ బస్సు కిందకు వెళ్లడంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పద్మశాలీ సంఘం అడ్‌హక్ కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం అడ్‌హక్ కమిటీ సభ్యులు

మందమర్రి, మార్చి 16: మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల పద్మశాలీ సంఘం భవనంలో ఆదివారం ఆ సంఘం అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. పాత కమిటీ పదవీ కాలం ముగియడంతో అడ్‌హక్ కమిటీ కుల బాంధవులకు సేవలందిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. అడ్‌హక్ కమిటీ సభ్యులుగా ఓ రాజశేఖర్, పుట్ట సదానందం, పిట్టల సుధాకర్, లక్షెట్టి రమేశ్, గోనె శ్రీనివాస్ ఎన్నియ్యారు. అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కులబాంధవుల నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన అనంతరం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని సభ్యులు పేర్కొన్నారు. పద్మశాలీ కులస్తులు అడ్‌హక్ కమిటీకి సహకరించాలని వారు కోరారు.

గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా ఎన్నికైన గండి కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం సభ్యులు

మందమర్రి రూరల్, మార్చి 16: క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గౌడ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గండి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ భూమయ్య గౌడ్, కార్యదర్శిగా బుడిగె శ్రీనివాస్ గౌడ్, గౌరవాధ్యక్షులుగా కంబగోని సుదర్శన్ గౌడ్, నీలం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పంజాల సంపత్ గౌడ్, తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, నల్లగొండ నరసింహం గౌడ్, కోశాధికారిగా మామిడి తిరుపతి గౌడ్, సహాయ కోశాధికారిగా మడ్డి సత్యనారాయణ గౌడ్, సమన్వయకర్తగా గడ్డం సంపత్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దీకొండ శ్యామ్ గౌడ్, పత్తి శ్రీనివాస్ గౌడ్, జంగం శ్యాసుందర్ గౌడ్, పల్లె శ్రీకాంత్ గౌడ్, బుర్కల విక్రం గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా పులి శ్రీనివాస్ గౌడ్, బుడిగె తిరుపతి గౌడ్, కత్తి రాజబాబు గౌడ్, సొల్ల శ్రీనివాస్ గౌడ్, బుడిగె రాజు గౌడ్, సమాచార కార్యదర్శిగా లుర్రి రామన్న గౌడ్, ప్రచార కార్యదర్శిగా రాపర్తి రాజేందర్ గౌడ్ మీడియా సోషల్ మీడియా కార్యదర్శిగా తాళ్లపెల్లి నరేశ్ గౌడ్, గౌరవ సలహాదారులుగా రంగు సురేందర్ గౌడ్, వడ్లకొండ ఐలయ్య గౌడ్, మెరుగు చంద్రయ్య గౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, బుడిగ రమేశ్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గౌడ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా చైర్మన్‌గా రమేశ్

కెరమెరి, మార్చి 16: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్‌గా రాథోడ్ రమేశ్ ఎంపికయ్యారు. నేషనల్ చైర్మన్ ఆదేశాల మేరకు రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కెరమెరి మండలానికి చెందిన రాథోడ్ రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లోని అవినీతి, అక్రమాలను బహిర్గతం చేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనలను నిరోధించడానికి పనిచేస్తానన్నారు. ఎన్‌హెచ్ఆర్సీ ఎజెండా, నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తూ సంస్థను ముందుకు నడిపించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, మార్చి 16 : ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 317 జీవో ప్రకారం స్పౌస్, పరస్పర బదిలీలు చేస్తామని, మార్చిలో 5 డీఏలు, పీఆర్సీ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇటీవల శాసనసభలో మాట్లాడుతూ, ఇప్పుడు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పడం శోచనీయమన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ సరెండర్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

భీమారం, మార్చి 16 : భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వివాహిత అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ కే శ్వేత తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి మమత (35) శనివారం రాత్రి గుండెపోటు తో మరణించగా, బంధువులు మాత్రం భర్త చంపి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఈ మేరకు మమత సోదరి గోమాస మౌనిక ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మమతను 15 సంవత్సరాల క్రితం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి మల్లేశ్‌కు ఇచ్చి వివాహం చేయగా మతిస్థిమితం సరిగ్గా లేకపోగా, ఇంట్లో వస్తువులను అమ్ముతున్నాడని భార్యాభర్తలకు గొడవలు అవుతున్నాయన్నాయని ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారికి 13 సంవత్సరాల కూతురు ఉన్నది.

రేపు క్రికెట్ టోర్నమెంట్

దహెగాం, మార్చి 16: మండలంలోని గెర్రె గ్రామంలో ఈనెల 18న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దందెర మల్లేశ్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ 6300230106 నంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీటీడీ గాయకుడిగా 'గరిమెళ్ల' సేవలు మరువలేనివి

మంచిర్యాల అర్బన్, మార్చి 16: జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభ నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో దండనాయకుల వామనరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వేదపండితుడు, జ్యోతిష్య శాస్త్రవేత్త కొమ్మెర విశ్వేశ్వర శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర సంగీత నాటక పరిషత్ అవార్డు పొందిన గరిమెళ్ల 2006 నుంచే టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టులో పనాచేశారని తెలిపారు. ఈ సందర్భంగా గాయకులు అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. సమితి ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, కవులు నోముల చంద్రశేఖర్, భూపతి సంతోష్ కుమార్, బెల్లాల సుగుణాకర్, ఏ సుధాకర్, నగేశ్, పెంచాల శ్రీనివాస్ తదితర కవులు హాజరై బాలకృష్ణ ప్రసాద్ సంగీత సేవలను కొనియాడారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 16: ఈనెల 18న జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాల మైదానంలో అండర్-14,16,18,20 బాల బాలికలు, పురుష మహిళల అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్నాక విజయ్, సట్ల శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని 18న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ స్థాయి బాలబాలికల, మెన్ ఉమెన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ కోసం ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడాకారులు తమ వెంట బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు.

ప్రైవేట్ అధికారుల నియామకం వద్దు

సింగరేణిలో కాంట్రాక్టు అధికారుల నియామకాన్ని యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని టీఎస్‌యూఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైపాల్ సింగ్, కార్యదర్శి సమ్ము రాజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ అధికారుల నియామకాన్ని విరమించుకోకుంటే తమ యూనియన్ పోరాడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రీజియన్ అధ్యక్షుడు కనకయ్య, ఉపాధ్యక్షుడు మీర్జా ఫయాజ్, కార్యదర్శి పోగుల శేఖర్, నాయకులు సారయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

బైక్ చోరీ : కేసు నమోదు

మంచిర్యాల అర్బన్, మార్చి 16: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ ఏరియాలో ఇంట్లో పార్క్‌చేసి ఉన్న బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు మంచిర్యాల పట